ఈనాడు
ఎన్ఆర్ఐ

# ఓసీఐ వర్క్‌షాప్ విజయవంతం




డల్లాస్: అమెరికాలోని డల్లాస్‌లో 'ఇండియన్ అమెరికన్ ఫ్రెండ్‌షిప్ కౌన్సిల్(ఐఏఎఫ్‌సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓవర్సీస్ సిటిజెన్స్ ఆఫ్ ఇండియా(ఓసీఐ)' కార్యశాల(వర్క్‌షాప్) విజయవంతమైనట్లు కౌన్సిల్ జనరల్ ఆఫ్ ఇండియా కార్యాలయం ప్రకటించింది. ఆగస్ట్ 20వ తేదీన డల్లాస్‌లోని పార్క్ ప్లాజా టవర్‌లో ఇండియా అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్(ఐఏఎన్‌టీ), డీఎఫ్‌డబ్ల్యూ ఏరియా ఇండియన్ కమ్యూనిటీ ఆర్గనైజేషన్స్ సహకారంతో కార్యక్రమం నిర్వహించారు. సీజీఐ నుంచి వచ్చిన ఆర్‌డీ జోషి, రాకేష్ శర్మ, చంద్రసేన్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటలవరకు తమ సేవలను అందించారు. క్యాంప్‌కు కావాల్సిన సకల ఏర్పాట్లను ఐఏఎఫ్‌సీ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు తైయబ్ కుందవాలా పర్యవేక్షించారు. 'సాధారణంగా సీజీఐ గురించి వివిధ ఫిర్యాదులు అందుతుంటాయి. అయితే కార్యశాల నిర్వహణకు సహకరించిన అధికారులకు అభినందనలు తెలుపుతున్నట్లు ఐఏఎఫ్‌సీ అధ్యక్షుడు ప్రసాద్ తోటకూర అన్నారు. ఎన్‌ఆర్‌ఐలకు బాసటగా నిలిచిన సీజీఐ డైరెక్టర్ అనుపమ్‌రేకు ప్రత్యేకగా కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. ప్రతి దరఖాస్తుదారుడికి పదిహేను నిమిషాల సమయాన్ని కేటాయించి వారికున్న సందేహాలను నివృత్తి చేస్తూ సీజీఐ అధికారులు సేవలు అందించారని ఐఏఎఫ్‌సీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ తైయబ్ కుందవాలా తెలిపారు. ఇటువంటి వేదికను ఏర్పాటు చేసినందుకు అనుపమ్‌రేకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఆడియో, వీడియో, వర్క్‌షాప్‌కు వచ్చినవారికి నీటి సదుపాయం, బేవరేజెస్‌ను ఏర్పాటు చేసి, వలంటీర్లుగా సేవలందించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఐఏఎఫ్‌సీ వైస్ ప్రెసిడెంట్ రావు కాల్వల, కార్యదర్శి జాన్ హామండ్, నిరంజన్ త్రిపాఠీ తదితరులు కార్యశాలకు వచ్చిన ప్రతి ఒక్కరికీ ఆహ్వానం పలికారు. ఐఏఎన్‌టీ కార్యదర్శి నరసింహ బక్కుల(బీఎన్), ఐఏఎన్‌టీ బోర్డ్ డైరెక్టర్ శైలేష్ షా, ఎన్‌ఏఎస్ఐఎం డైరెక్టర్ ముజీబ్ సయ్యద్ వర్క్‌షాప్ విజయవంతంలో కీలకపాత్ర పోషించారు. ఐఏఎఫ్‌సీ అడ్వయిజరీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అబిద్ అబేది,

ఐఏఎన్‌టీ అధ్యక్షురాలు ఇందు మందాడి, ఐఏఎన్‌టీ గౌరవాధ్యక్షుడు సల్మాన్ ఫర్షోరి, ట్రస్ట్ సభ్యులు షబ్నాం మోద్గిల్, సుధీర్ పారిఖ్, జాక్ గోద్వానిలు తమ సహాయసహకారాలను అందించారు.

